సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
మంగళవారం, జూలై 09, 2024
డిజిటల్



## పేదల ఇళ్లను కూల్చేయడం
# దారుణం

### కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గాన్ని అడ్డుకుంటాం
### బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) : హైదరాబాద్ : పీర్జాదిగూడలో పేదల ఇళ్లను కూల్చేయడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాన్ని అడ్డుకుంటామని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. భూముల ధరలు పెరిగాయని ఇప్పుడు కూల్చివేయటం దారుణమని, అవి అక్రమ భూములు అయితే ఆనాడు ఇళ్ల నిర్మాణానికి ఎలా అనుమతి ఇచ్చారని? ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు.. సాయిప్రియ ఎన్‌క్లేవ్ లో ఎమ్మార్వో  నాయకత్వంలో పోలీసులను అడ్డుపెట్టుకుని పేదలు కట్టుకున్న ఇండ్లను కూలగొడుతూ నీతిమాలిన చర్యకు ప్రభుత్వం పాల్పడుతోందని ఆయన మండిపడ్డారు.

ఈ సమస్యపై మాట్లాడటానికి అధికారులు, మంత్రులకు ఫోన్ చేస్తే వారి నుంచి స్పందన లేదని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడితేనే అధికారం కోల్పోయిందని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్ల క్రమబద్ధీకరణకు శాశ్వత పరిష్కారం చూపుతూ జీవో 118ని విడుదల చేసిందన్నారు. ఆ జీవోను సక్రమంగా అమలు చేయకుండా ఇష్టానురీతిగా అధికారులు, పోలీసులను అడ్డుపెట్టుకుని ఇండ్లను కూల్చడం దుర్మార్గ చర్యని దుయ్యబట్టారు. కేవలం కేసీఆర్ ను ఓడగొట్టాలనే సంకల్పంతో కాంగ్రెస్ కు ప్రజలు అధికారమిచ్చారని అన్నారు. అయితే  కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి ఇండ్లను కూల్చుతోందని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. పేదలపై దండయాత్ర చేయడం న్యాయమా?, పేదల ఇండ్లు కూల్చడమే మీ కర్తవ్యమా? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సమస్యల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. పీర్జాదిగూడ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, బాధిత పేద ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.





## డ్రగ్స్‌కి బానిస కావొద్దు
### సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ

2లో..

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట్,హుస్సేన్ నగర్, రాఘవపేట్, నడికుడ, మొగిలిపేట్, ఓబులాపూర్, సంగేంశ్రీ రాంపూర్, దామరాజ్ పల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి, వేంపల్లి వెంకట్రావుపేట్, రేగుంట, సాతారం, గుండంపల్లి, ఫ్యాక్టరీ చిట్టాపూర్, సిర్పూర్, కుస్తాపూర్, రత్నాపూర్ మొత్తం 63 చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వారితోపాటు మాజీ జెడ్పీటీసీ సంధిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కాటిపల్లి సరోజన ఆదిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, దేవా మల్లన్న, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ కీటక జనిత వ్యాధులపై అవగాహన

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని ఎత్తోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సీజనల్ వ్యాధుల, జాతీయ కిటక జనీత వ్యాధుల పై అవగాహనా సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి వారి ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా, దోమల వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు తెలియ చేయాలన్నారు. దోమలు కుట్టకుండా, పుట్ట కుండా పూర్తిగా జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ,ప్రతి వారానికి ఒక సరి గోళ్లు కత్తిరింకొవాలని సూచించారు.బయట తిను బండారాలు శుభ్రంగా కడిగి తినాలని అన్నారు. బయట లభించే చిరు తిండన్లు తినకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పి.హిమాంజలి, ఏఎన్ఎం సరోజ, ఆశా వర్కర్లు స్రవంతి, అరుణ, రుక్మిణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌కి బానిస కావొద్దు

## సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ

తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) : యువత వ్యసనాలకు డ్రగ్స్‌కు బానిస కావొద్దని సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ అన్నారు. సోమవారం శాంతినగర్ చౌరస్తాలో 'మీకోసం' అనే కార్యక్రమాన్ని మొదటిసారిగా సిరిసిల్లాలో ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత వ్యసనాలకు బానిస కావొద్దని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు గంజాయి ఇతర వ్యసనాలకు బానిసై ప్రజలను ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎవరైనా ఇలా వ్యవహరిస్తున్నట్టు తెలిస్తే సమాచారం అందించాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. యువత బాగుపడాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి, కౌన్సిలర్ రెడ్యానాయక్, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ వెంగళ లక్ష్మీనరసు, పోలీసు వార్డు ఆఫీసర్ కానిస్టేబుల్ పుల్కం శ్రీను, శ్రీకాంత్ స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఏబీవీపీ విద్యార్థులు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోరుట్లలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి మాడ వేణి సునీల్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం నిరంతరం అనేకమైన ఉద్యమాలు నిర్వహిస్తూ, నిత్యం సమాజం కోసం దేశం కోసం పాటుపడే ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ జాతీయ పునర్ నిర్మాణమే లక్ష్యంగా అనేకమంది విద్యార్థులను దేశభక్తి వైపు జాతీయత భావం వైపు నడిపిస్తూ, కేవలం ఆందోళనాత్మక కార్యక్రమాలకే పరిమితం కాకుండా నిర్మాణాత్మక కార్యక్రమాలు సైతం నిర్వహిస్తూ సమాజానికి మరింత దగ్గరగా నిత్యం విద్యార్థి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని, తెలంగాణ ఉద్యమంలో సైతం ఏబీవీపీ పాత్ర కీలకమని గుర్తు చేశారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సుమారు 60 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థుల సంస్థ ఏది అంటే ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులచే మొక్కలు నాటించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ విభాగ్ కన్వీనర్ మామిడిపల్లి పవన్, నగర సంయుక్త కార్యదర్శి మహాదేవ్, ప్రణయ్, నితీష పాల్గొన్నారు.




**మొక్కలు నాటిన డాక్టర్ కరణ్.**

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో డాక్టర్ కరణ్ వైద్య సిబ్బందితోపాటు మొక్కను నాటారు. ఆయన మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పీ.హెచ్.సి.లో మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. పి హెచ్ సి ఆవరణలో మొక్కలు నాటడంతో ఆరోగ్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలలో మొక్కలు నాటాలని ఆయన ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మొక్కలు నాటడంతో వాతావరణ కాలుష్యం నుంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. మొక్కలను నాటడంతో వర్షాలు అధికంగా పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాధిక, మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, ఆరోగ్య సూపర్వైజర్ సాయికుమారి, ఏఎన్ఎం లలిత, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్ జయంతి

## నివాళులర్పించిన ప్రముఖులు



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు . అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు ఆరోగ్యశ్రీ పథకం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ అలాగే పేద విద్యార్థులు ఇంజనీర్ చదవాలన్న కోరికలు వారిని నిజం చేశారని అలాగే పేదలకు అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల లింగారెడ్డి, సాయన్న, చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, జెట్టి లక్ష్మణ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బురం మహేందర్, జాకీర్, షకీల్, పుల్లూరు వెంకటేష్, మల్లేష్, శంకర్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


### నివాళులర్పించిన కొలన్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి75వ జయంతిని పరిష్కరించుకొని షాపూర్ నగర్ చౌరస్తాలో వైయస్సార్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ,ఉచిత విద్యుత్తు వంటి గొప్ప పథకాలను మహానేత వైఎస్ఆర్ ప్రవేశపెట్టన్నారు. రెండు రాష్ట్రాల ప్రజలు వైఎస్ఆర్ ఎప్పటికి తమ గుండెల్లో పెట్టుకుంన్నారు . పేదల కోసం పరితపించిన వ్యక్తి వైఎస్ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరువులు వైయస్సార్ అభిమానులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ ఎన్ఎస్‌యూఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

### నివాళులర్పించిన జువ్వాడి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలన ఎవరు మర్చిపోలేనిదని అన్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ ఎంబెరీ నాగభూషణం, ఎంబేరి సత్యనారాయణ, మచ్చ కవిత, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, దండవేని వెంకట్, ఎడ్ల రమేష్, మల్లారెడ్డి, చిట్టి మిల్లి రంజిత్ గుప్తా, తుపాకుల బాజన్న, పాతర్ల సత్యం, రిజ్వాన్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సైదు గంగాధర్, పోగుల భూమన్న, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కన్నుల పండువగా జగన్నాథస్వామి రథయాత్ర



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర ఘనంగా కొనసాగింది. ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు లు ప్రత్యేక పూజలు చేసి అనంతరం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం సమీపం నుండి ప్రారంభమైన రథయాత్ర కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, బస్ డిపో మీదుగా మహాలక్ష్మి దేవాలయం వరకు రథయాత్ర కొనసాగింది.

భక్తి శ్రద్ధలతో స్వామివారి రథాన్ని లాగుతూ భక్తులు పరమానందాన్ని పొందారు. హరే కృష్ణ హరే కృష్ణ... కృష్ణ కృష్ణ హరే హరే అంటూ స్వామివారి రథం ముందు నృత్యాలు చేశారు భక్తులు. ఃఆశాడం ద్వితీయ పక్షం నుండి ఆషాడ దశమి వరకు 9రోజుల పాటు జగన్నాథ రతయాత్ర కొనసాగుతుందని ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధులు తెలిపారు. టెంపుల్ కి వెళ్లి దర్శనము చేసుకోలేని భక్తుల వద్దకు స్వామివారు ఈ రథయాత్ర ద్వారా మన ముంగిళ్ళలోకి వస్తున్నారని, ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శనం చేసుకోవాలని కోరారు. 9వ తేదీ కోరుట్ల,11వ తేదీ రాయికల్,13వ తేదీ జగిత్యాల, 15వ తేదీ కరింనగర్ పట్టణాల్లో రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## జాతీయ స్ఫూర్తి సేవారత్న అవార్డుకు డాక్టర్ పేట భాస్కర్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జాతీయ స్థాయిలో సామాజిక ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కు జాతీయ స్థాయిలో భారతీయ స్ఫూర్తి సేవా రత్న అవార్డుకు ఎంపికైయ్యారు. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను సోషల్ సర్వీస్ కేటాగిరిలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి ఈ మధ్యనే డాక్టరేట్ అవార్డు కూడా పొందారు. సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆద్వర్యంలో ఈనెల 13న హైదరాబాద్ లో సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానం చేయనున్నారని పేట భాస్కర్ తెలిపారు.



## నూతన చట్టాలపై అవగాహన సదస్సు


**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు నూతన నేర చట్టాలపై మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల రోడ్‌లో గల విదిత్ ఫంక్షన్ లోని న్యాయవాదులకు, పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. న్యాయవాదులకు మరియు పోలీసు సిబ్బందికి రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి, చైర్మన్ ఫర్ స్టేట్ ల్యాండ్ అక్విసేషన్ ట్రిబ్యునల్ అజిత్ సింహరావు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన భారతీయ న్యాయ సన్నిహిత, నాగరిక్ సురక్షా సన్నిహిత, సాక్ష్య అధినియం చట్టాలు పోలీసులకు, న్యాయవాదులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నిందితులకు శిక్షలు పడటంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుందన్నారు. తక్కువ టైంలోనే కేసుల్ని విచారించడం వలన కేసుల పెండెన్సీ కూడా తగ్గుముఖం పడుతుందని నీలిమ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, కోరుట్ల, మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస్ రావు, పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శులు సుతారి శ్రీనివాస్, తునికి వేణుగోపాల్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాస్, కోరుట్ల, మెట్‌పల్లి బార్ సభ్యులు పాల్గొన్నారు.



# పెద్దమ్మతల్లికి బోనాలు

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో 14వ వార్షికోత్సవం బంగారు పెద్దమ్మ తల్లికి బోనాల జాతర వైభవంగా నిర్వహించారు. మహిళలు రోజంతా ఉపవాసం ఉండి అమ్మవారికి బొనాలను నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య పురవీధుల గుండా బోనాలను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. పోతు రాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాల వేడుక ఘనంగా సాగింది. పట్టణ శివారులో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయం వద్దకు బోనాలను ఊరేగించారు. అనంతరం ఆలయం చుట్టూ బోనాలతో ఐదు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి భక్తి భావంతో బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పోతురాజుల విన్యాసాలు కేరింతల మధ్య బోనాల వేడుక ఘనంగా సాగింది. ఈ వేడుకలకు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు ఆదిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత,ముదిరాజ్ సంఘం,అడకట్టు సంఘం అధ్యక్షులు జక్కం బాబు,మఠంవాడ సంఘం యామ గణేష్,జక్కం రమేష్, పోచమ్మ వాడ సంఘం నేమూరి బాలకృష్ణ,జిట్టవేణి నరసయ్య, కౌన్సిలర్ యమ రాజయ్య, మారంపల్లి రంజిత్,నేమురి లక్ష్మయ్య,ముదిరాజ్ సంఘ సభ్యులు,మహిళలు,భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వజ్రం కంటే విలువైనది పుస్తకం



## ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట షిర్డీ హిల్స్ లో నూతంగా ఏర్పాటు చేసిన డా. బి.ఆర్.అంబేద్కర్ & బాబు జగ్జీవన్ రామ్ గ్రంథాలయ నిర్మాణ దాత దాసు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ వజ్రం కంటే విలువైనది పుస్తకం అని, దైనందిక జీవితంలో మానసిక ప్రశాంతతను పొందేందుకు మంచి పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, శ్రీవేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు ఎత్తరి మారయ్య, యేసురత్నం, ఇందిరా గౌడ్, విఠల్, బ్రహ్మానంద చారి, భద్రప్ప, జైహింద్ రాంబాబు, అనిల్, ఎస్ రాజు, కరుణాకర్, నాగేష్, ఎస్.మహేందర్, స్వామి దాసు, ప్రభాకర్, నరేందర్, శ్రీ సాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ షిరిడి హిల్స్ అధ్యక్షులు సిహెచ్.దాస్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్ర శేఖర్, కోశాధికారి ఎం.శేషు, బస్తివాసులు పాల్గొన్నారు.